## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కాలనీల వాణిజ్య దుకాణాలను వేలం వేయొద్దని ధర్నా

అల్వాల్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీల్లోని వాణిజ్య సముదాయాలను వేలం వేసి విక్రయించవద్దని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అల్వాల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు అశోక్, రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని 16 కాలనీలలో 992 వాణిజ్య దుకాణాలను వేలం వేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

గురువారం,ఏప్రిల్,16,2026

పేజీలు : 8


# ఇంటి నుంచి బయటకు వెళ్లినవాళ్లు సురక్షితంగా తిరిగి రావాలి' - డీజీపీ శివధర్ రెడ్డి ఆకాంక్ష

కామారెడ్డి, ఏప్రిల్ , (ప్రజాదర్బార్ ప్రతినిధి ) : రహదారి ప్రమాదాలను అరికట్టడానికి 'వచ్చి బతికి ఉండాలి' కార్యక్రమాన్ని కేవలం ఒక్క కార్యక్రమంగా కాకుండా ఉద్యమంగా మలిచి ముందుకెళ్లాలని తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి స్పష్ట పిలుపు నిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల చర్యల్లో భాగంగా మంగళవారం కళాభారతి సభామండపంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రజల్లో భద్రత భావనను మరింత బలపరిచింది. ప్రముఖుల పాల్గొన్న కార్యక్రమం డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, బాన్సువాడ డీఎస్పీ విఠల్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్, ఆర్డీఓ ఎన్వీ గిరి, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జిల్లా అధికా రుల మధ్య ఐక్యతను ప్రదర్శించింది. హెల్మెట్, సీట్ బెల్ట్‌లు ప్రాణాల కవచం డీజీపీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను కట్టుబాటు చేయాల్సిన అత్యవసరతను వివరించారు. ద్విచక్ర వాహనా లపై ప్రయాణించేవారంతా ఇద్దరూ తప్పక శిర స్త్రాణం ధరించాలి. 4-5 సంవత్సరాల చిన్న పిల్లల కు కూడా శిరస్త్రాణం పెట్టించడం చాలా ముఖ్యమ ని సూచించారు. చదరపు వాహనాల్లో డ్రైవర్‌తో పాటు పక్కన కూర్చున్నవారూ సీట్ బెల్ట్ ధరించా లి. ఇది ప్రమాద సమయంలో ప్రాణాలను రక్షిస్తుం దని చెప్పారు. ముందుచూపుతో జాగ్రత్తగా వాహ నం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి చేరుకోవాలని ఆకాం క్షిస్తున్నానని డీజీపీ అన్నారు. అందరి సహకారం తో అవగాహన పెంచి అనేక ప్రాణాలను కాపాడ వచ్చని నమ్మకంగా చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ, నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయ న్నా రు. ఇంటి నుంచి బయటకు వెళ్లినవాళ్లు సురక్షి తంగా తిరిగి వస్తారని తెలిపారు. రహదారి నియ మాలు పాటిద్దాం - సమాజంలో ప్రమాదాలు అరికడదాం" అనే సందేశంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. నాటకాలు, పంపిణీలు కార్యక్ర మాన్ని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రోడ్లపై వేగ వంతమైన డ్రైవింగ్, లైట్లు ఉల్లంఘనల వల్ల జరిగిన యథార్థ ప్రమాదాలపై నాటకాలు ప్రదర్శిం చారు. జిల్లాలో చోటుచేసుకున్న నిజ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ నాటకాలు ప్రేక్షకులను ఆకర్షించాయి.





ఎస్పీ వివరాలు: 2025లో ప్రమాదా లు తగ్గాయి. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుంచి 18 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టా మని తెలిపారు. సెల్‌ఫోన్‌ను అవసర సమయాల్లో మాత్రమే ఉపయోగించాలని, వాహనం నడిపేట ప్పుడు అది ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చ రించారు. కార్యక్రమంలో 300 మందికి శిరస్త్రా ణాలు, 161 ట్రక్-లారీ డ్రైవర్లకు ఉచిత కళ్లజోడ్లు పంపిణీ చేశారు. ప్రమాదాలకు కారణమైన ముప్పు ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు తీసుకున్నా మని చెప్పారు. 2025లో రోడ్డు ప్రమాదాలు తగ్గు ముఖం పట్టాయని వెల్లడించారు. కలెక్టర్ నిధులతో ఈ చర్యలు సమర్థవంతంగా అమలవుతున్నా యని పవర్ పాయింట్ ద్వారా వివరించారు. హీరో వంకాయల రవి కీ ఘన సన్మానం ఈ సంద ర్భంగా 50 మందిని రక్షించిన వంకాయల రవిని డీజీపీ చేత సన్మానించారు. పోలీసులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమం జిల్లా ప్రజల్లో రహదారి భద్రత గుర్తుంచుకునేలా చేసింది. మరిన్ని అవగాహన కార్యక్రమాలతో ప్రమాదాలు పూర్తిగా అరికట్టగలం. అని అన్నారు.

# ఆదివాసీల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా వలస గ్రామాల్లో జిల్లా వైద్యాధికారి పర్యటన

కొత్తగూడెం ఏప్రిల్ 15/ ప్రజా దర్బార్:మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే వలస ఆదివాసీల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ యంత్రాంగం కదిలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్రాంతినగర్ (గుత్తికోయ గ్రామం) లో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. రవాణా సౌకర్యాలు సరిగా లేని ఈ శివారు గ్రామంలో డాక్టర్ రాథోడ్ కాలినడకన ప్రతి ఇంటికీ వెళ్లారు. అక్కడ నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితిని, వారి ఆహార అలవాట్లు మరియు జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రవాణా ఇబ్బందుల దృష్ట్యా గర్భిణీలు ప్రసవానికి ముందే 'బర్త్ ప్లాన్' సిద్ధం చేసుకోవాలని, ఇందుకు ఆరోగ్య సిబ్బంది తగిన సహాయం అందించాలని ఆదేశించారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి వెళ్లి వచ్చే గ్రామస్తులకు తప్పనిసరిగా మలేరియా పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవిలో అడవులకు వెళ్లేవారు వెంట త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలని, తినడం వల్ల వాంతులు, విరేచనాలు వచ్చే ముప్పు ఉందని హెచ్చరించారు. లిఅత్యవసర మందులు, పాముకాటు, కుక్కకాటు వంటి ప్రమాదాలకు రేగళ్ల పీహెచ్‌సీలో మందులు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు మూఢనమ్మకాలు వీడి వైద్యులను సంప్రదించాలని కోరారు. మారుమూల ప్రాంతంలో నిరంతరం సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బంది రామచంద్రు, పార్వతి, ఎం.ఎల్.హెచ్.పి వీరభద్రం మరియు ఆశా కార్యకర్త పద్మలను జిల్లా అధికారి ప్రత్యేకంగా అభినందించారు. గౌరవిస్తూనే, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రతాప్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని కలిగోట వీణను
# అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



రామారెడ్డి,15 ఏప్రిల్ , ( ప్రజాదర్బార్ ) :గర్గుల్ గ్రా మంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లావాసుల కు గర్వకారణంగా నిలిచింది.ఇటీవల రాంచీ, రాజగిర్‌లో జరిగిన కుర్రలు జాతీయ హాకీ సంగ్రా మంలలో ఆమె అసాధారణ ప్రదర్శనతో భారత జట్టుకు ఎంపికైంది. ఏప్రిల్ 19 నుంచి భోపాల్‌లోని క్రీడా అభివృద్ధి కేంద్రంలో భారత జట్టు శిబిరం నిర్వహబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న కుర్రలు (18 ఏళ్ల లోపు) ఆసియా కప్‌కు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది.18 ఏళ్ల లోపు భారత హాకీ జట్టుకు ఎంపికైన వీణను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన కలెక్టరేట్ చాంబర్‌లో అభినందించి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా విభాగ అధికారి ఎస్. రాజు, శారీరక శాస్త్ర నిర్దేశ కుడు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భం గా మాట్లాడిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, వీణ వంటి విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తు న్నారు. ఇలాంటి యువతకు ప్రోత్సాహం అందించ డం మా బాధ్యత అని పేర్కొన్నారు. వీణ తన గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మద్దతుతో ఈ స్థాయికి చేరుకున్నానని, ఆసియా కప్‌లో భారత్‌కు గొప్ప పేరు తెచ్చేందుకు శ్రమిస్తా నని తెలిపింది. ఈ సత్కార కార్యక్రమం జిల్లా విద్యార్థుల్లో క్రీడల పట్ల ఉత్సాహాన్ని మరింత పెంచింది.

# చండూరు మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి:నలుగురి ఎన్నిక ఖరారు

చండూరు, ఏప్రిల్ 15:( ప్రజా దర్బార్ ) చండూరు మున్సిపాలిటీలో బుధవారం కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మున్సిపల్ శాఖపై ప్రత్యేక అవగాహన ఉన్న వ్యక్తులతో పాటు మైనారిటీ వర్గాల నుంచి ప్రతినిధులను ఎన్నుకున్నారు.?మున్సిపల్ నిబంధనల ప్రకారం, వేర్వేరు విభాగాల నుంచి మొత్తం నలుగురు సభ్యులు కో–ఆప్షన్ పద్ధతిలో ఎన్నికయ్యారు మున్సిపల్ అనుభవజ్ఞుల కోటాలో మోగుదాల సత్తమ్మ,?కల్లెట్ల చంద్రకళ(వీరిద్దరూ మున్సిపల్ పాలనపై ప్రత్యేక అవగాహన,అనుభవం కలిగిన వారు.?మైనారిటీ ప్రతినిధుల కోటాలో ?షేక్ ఖలీల్, మహమ్మద్ సలీమా,?పారదర్శకంగా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడింది. ఎన్నికైన సభ్యుల పేర్లను అధికారులు అధికారికంగా ప్రకటించగానే సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి. కొత్తగా ఎన్నికైన కో–ఆప్షన్ సభ్యులకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధిలో నూతన సభ్యులు తమ అనుభవాన్ని జోడించి, కౌన్సిల్‌కు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్



మల్లేశం పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిల్ సభ్యులు ?బుషిపాక వాసు, ?జెల్ల ధనమ్మ, ?కోడి సుష్మ వెంకన్న?, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ తదితరులు హాజరై ఎన్నికైన సభ్యులను సన్మానించారు.

# అడవిదేవులపల్లిలో ఘనంగా పోషణ పక్షం

అడవిదేవులపల్లి ఏప్రిల్ 15 ప్రజాదర్బార్‌దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీడీపీఓ చంద్రకళ పాల్గొని మాట్లాడారు పిల్లల భవిష్యత్తుకు పునాది పడే మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు.పిల్లల శారీరక,మానసిక అభివృద్ధి మైలురాళ్ళపై తల్లులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలు మొబైల్ ఫోన్ లకు అడిక్ట్ వడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ,వాటి వల్ల కలిగే నష్టాలను వివరించి,తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు.?బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని కోరారు.?అనుబంధ పోషకాహారం ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు పోషకాలతో కూడిన అనుబంధ ఆహారాన్ని అందించాలని,రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య,మండల విద్యాధికారి వరలక్ష్మి,మండల మెడికల్ ఆఫీసర్ అజహర్,మండల సూపర్వైజర్ నాగరాణి,ఏఎన్ఎం ముత్యాలమ్మ,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు శోభ,మణెమ్మ,నారాయణమ్మ, రమాదేవి,కలకొండ రేణుక,ఆయాలు,ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





మునుగోడు ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్ ) రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. బుధవారం మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అనవసరంగా తొందరపడి దళారులను ఆశ్రయించవద్దని ఆయన కోరారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యా నికి 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుందని ఆయన తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేటప్పుడు తేమ, తాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య, ము నుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, ఏఈఓ వెంకటేష్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఇల్లందులో పర్యటించిన భూక్య సంజీవ నాయక్.


ఇల్లందు ప్రతినిధి,ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్ ): భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు నియోజకవర్గ ఇల్లందు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్య సంజీవ్ నాయక్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 16వ వార్డులో ఉద్యమకారుడు ఆదోరి రవి మాతృమూర్తి మరి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. 22వ వార్డులో బీఆర్ఎస్ యూత్ లీడర్ లలిత్ కుమార్ పాసి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్,సేవాలాల్ సేన జాతీయ నాయకుల కిషన్ నాయక్,ఇల్లందు టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ జబ్బర్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, డాక్టర్ యాకూబ్, ధనియాలపాడు ఉపసర్పంచ్ అంజి నాయక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బౌసింగ్, వసంత కుమార్, గడ్డి శీను, లక్కినేని శ్యామ్ లక్కినేని రఘు, మాలోత్ శివకృష్ణ,రాందాస్, పాల్గొన్నారు.



# కన్నుల.. పండువగా మాకుల పారువేట

## - ఘనంగా వెంకటేశ్వర స్వామి ఊరేగింపు.. - దాదాపు 400 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా పారువేట ఉత్సవం - ప్రజలు తమ గ్రామానికి స్వామివారి పల్లకి రాగానే సంబరాలు... - పారువేట ఒక దేవ ఉత్సవం. - ప్రశాంతంగా ముగిసిన మాకుల బ్రహ్మోత్సవాలు..

మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 15 :- మరిపెడ మాకుల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం పారువేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అంగరంగ వైభవంగా అలంకరించిన అశ్వాహనంపై మాడవీధుల గుండా దేవాలయం నుండి మాకుల తండా మరిపెడ గ్రామంలోకి 2 కిలోమీటర్ల దూరంలో వెంకటేశ్వర స్వామిని ఊరేగింపు కొనసాగింది.పారువేట ఉత్సవం లేదా పార్వేట అనేది దేవాలయాలలో, ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి వంటి క్షేత్రాలలో అత్యంత వైభవంగా జరిగే ఈ సాంప్రదాయ ఆధ్యాత్మిక వేడుక. ఇది స్వామివారు వేటగాని రూపంలో భక్తులకు దర్శనమిస్తూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే పారువేట ఉత్సవ దైవ వేట ఉత్సవమూర్తిని క్షత్రియ వేటగాని వేషధారణలో అలంకరించి, ఆయుధాలతో,శంఖం, చక్రం, గద, బాణం ఊరేగింపుగా తీసుకువెళతారు. పార్వేటి మండపం స్వామివారిని ఆలయం నుండి దూరంగా ఉన్న పార్వేటి మండపానికి తీసుకువెళ్లి, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సంప్రదాయం ప్రకారం వేటలో భాగంగా పొదల్లో దాచిన బంగారు జింకలను స్వామివారు వేటాడినట్లుగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు. ఈ మాకుల ఆలయ ప్రాంగణంలో భక్తులంతా చెట్టుచెట్టుకు విడిది ఏర్పాటు



చేసుకొని సేదతీరడంతో మినీ మేడారం జాతర లాగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగుం డా ఆలయ ఈవో వెంకట్రావు, అనువంశిక చైర్మన్ జగన్నాథచార్యులు, మున్సిపల్ చైర్పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్రెడ్డి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. మరిపెడ పోలీసులు కూన్య తండ రోడ్డు మరమ్మతులు కాకపోవడంతో పోలీసులు వన్వే రూల్స్ అమలు చేశారు. మరిపెడ విలేజీ నుంచి వాహనాలను మాకుల టెంపుల్కు చేరే విధంగా అనుమతించి, తిరుగు ప్రయాణం కూన్యాతండా మీదుగా మరిపెడ బంగ్లాకు చేరుకునేలా పోలీసులు వన్వే ఆంక్షలు విధించారు. పారువేట సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రోప్ పార్టీ టీంలను అధిక సంఖ్యలో మోహరించారు. భక్తుల కోసం మరిపెడ డాక్టర్ రవి ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్యులు ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దాతలు సూర్య ఫెర్టిలైజర్ , స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు జాతరకు వచ్చే భక్తులకు ఉచితంగా మజ్జిగ, తాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు భద్రత బలగాలతో సిఐ పవన్ కుమార్ ఎస్సైలు వీరభద్రరావు , కోటేశ్వరరావు,సంతోష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి టిఫిన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



అల్వాల్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): మహిళా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి ఉపాధి అవకాశాలు కీలకమని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆల్వాల్ లయోలా కాలేజ్ సమీపంలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి టిఫిన్ సెంటర్, ఫిష్ ఫ్రై దుకాణాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. మహిళా సమాఖ్యల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ సుధాకర్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకురాలు శ్యామల రవి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి అర్బన్ హెల్త్ సెంటర్‌పై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 15:భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన,వైద్యులు మరియు సిబ్బంది హాజరు,విధుల నిర్వహణపై వివరాలు తెలుసుకుని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి రోజువారీగా వచ్చే రోగుల సంఖ్యపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి,వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై 'అరైవ్ ఎలైవ్' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



అశ్వారావుపేట, ఏప్రిల్ 15. ప్రజా దర్బార్ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన 'అరైవ్ ఎలైవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు.



ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, యువతలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్,తహసిల్దార్ డి కిషోర్, ఎంపీడీవో అప్పారావు, సిఐ నాగరాజు, ఎస్సైలు యాయాతి రాజు, అఖిల, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు జాతీయస్థాయి సమావేశాలు నిర్వహించడం అభినందనీయం

## --ధన్వాడలో ఎన్‌యూజే(ఐ) మహాసభల పోస్టర్ ఆవిష్కరణ. --రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్15. హైదరాబాద్ వేదికగా జర్నలిస్టులు జాతీయస్థాయి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో బుధవారం ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఇం డియా) (ఎన్‌యూజే(ఐ)) జాతీయ సమావేశాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎన్‌యూజే(ఐ) అనుబంధ యూనియన్ అయిన తెలం గాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల జర్నలిస్ట్ ప్రతినిధులు హాజరయ్యేలా, హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ




ప్రతిష్టాత్మక సమావేశాలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.జర్నలిస్టుల సమస్యలపై చర్చించేందుకు ఈ వేదిక ఉపయోగ పడుతుందని ఆకాంక్షిస్తూ,కార్యక్రమ నిర్వాహకులైన టీఎస్‌జేయూ రాష్ట్ర,జిల్లా కమిటీలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జే యూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు అరిగేల జనార్ధన్,గట్టు రవీందర్,ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రవాణా శాఖ మంత్రినీ కలిసిన జే.సాంబశివ ఆర్టీసీ నీ ప్రభుత్వంలో విలీనం చేయాలని వినతి..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదిలాబాద్ రీజియన్ అధ్యక్షుడు జే సాంబశివ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఉద్యోగుల కోసం పి.ఆర్.సి ని త్వరలో ప్రకటించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రీజియన్‌లోని ప్రతి డిపోలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. డిపో స్థాయిలో వస్తున్న సమస్యలను డిపో మేనేజర్లతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని, అలాగే రీజినల్ మేనేజర్‌తో కూడా సమావేశం ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, డిపో, రీజినల్ స్థాయిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మీరు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదిలాబాద్ రీజినల్ కమిటీ



సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.అయితే తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ఎవి దృష్టికి తీసుకువెళ్తానని బరోసా ఇచ్చారు.

# ఉన్నత చదువులకు ఫీజు రాయితీ ఎంతో ఉపయోగం: జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15: (ప్రజా దర్బార్ ) పదవ తరగతి విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రాయితీలలో ధ్రువీకరణ పత్రాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం నాడు తూప్రాన్ మ ున్సిపాలిటీ పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు క్యాస్ట్ ఇన్కమ్ బర్త్ సర్టిఫికెట్స్ అందజేశారు.తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో తూప్రాన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్, బర్త్ సర్టిఫికెట్లను తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలిసి పదవ తరగతి చదువుతున్న 241 విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి ధీటుగా నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తుందని దానికి అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈరోజు మీరు పొందిన సర్టిఫికెట్లు ఫీజు రాయితీలలో ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను విరిగా పాఠశాలకు పంపించి చదువుకునే విధంగా ప్రోత్సహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ ,ఎం.ఈ.ఓ సత్యనారా యణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం




అల్వాల్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) : రోడ్డు ప్రమా దాలను నివారించాలంటే హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, వేగ పరిమితులను పాటించ డం వంటి చర్యలు అవసరమని పాల్వాల్ సిఐ ప్రశాంత్ తెలిపారు. 18 సంవత్సరాల లోపు ఉన్న వారు వా హనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ ఎం వి ఐ లావణ్య హెచ్చరించారు. బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి ఓల్డ్ ఆల్వాల్ బాలుర ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ సమస్యలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేం దుకు ట్రాఫిక్ పోలీసులు “అరైవ్--అలైవ్” కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి సర్కిల్‌గా ఏర్పడి ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్ర మంలో అల్వాల్ ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ కిషోర్, పోలీసు సిబ్బంది, ఎంఈఓ మురళీ కృష్ణమూర్తి, పీఈటీ టీచర్ మురళీకృష్ణ శర్మ, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనుషుల్లో మానవత్వం మిగిలి ఉంది

మక్తల్ ఏప్రిల్ 15 ప్రజాదర్బార్ మక్తల్ నియోజకవర్గంలో మక్తల్ పట్టణంలో మండుతున్న ఎండలలో ఒక వృద్ధుడు రోడ్డు దాటడంలో ఇబ్బంది పడుతుంటే అటుగా వెళ్తున్న విలేకరి అంజన్న ప్రసాద్ మనసు చెల్లించి మానవ దృక్పథంతో వృద్ధుని చేయి పట్టుకొని రోడ్డు దాటించాడు నేటి సమాజంలో ఉ రుకుల పరుగుల జీవితంలో పక్కవారిని పట్టించుకోని సహాయం చేసే గుణం మానవులు కోల్పోతున్నారని కొందరు అంటున్న ఇలాంటి సన్నివేశాలు చూస్తే మనుషులలో సహాయం చేసి మనుషులు ఉంటానని గుర్తుకొస్తుంది వృద్ధిని రోడ్డు దాటిస్తున్న దృశ్యం కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమంలో వైరల్ చేయడంతో విలేఖరి అంజన్ ప్రసాద్ మానవత్వం గుణాన్ని కొందరు ప్రశంసించారు



# 'పిల్లలు అనుక్షణం జ్ఞానాన్వేషణ చేయాలి

## -రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య.

## -ఊషన్నపల్లి పాఠశాలలో ఘనంగా విద్యార్థి జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్15(ప్రజాదర్బార్):పాఠశాల పిల్లలు మంచి అలవాట్లను కలిగి ఉండటంతో పాటు అనుక్షణం జ్ఞానాన్వేషణ చేయాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,ఊషన్నపల్లి ప్రభుత్వప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు.బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థి పెండ్లి నితీష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తన జన్మదినం సందర్భంగా అందంగా ముస్తాబై పాఠశాలకు వచ్చిన బాలుడు నితీష్ తోటి సహచరులతో కలిసి సంతోషంగా గడిపారు.నితీష్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో విలసిల్లాలని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.వారు స్వీట్లు తినిపించి, అబ్బాయిని దీవించి,ఆశీర్వదించారు.అతనికి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పిల్లల సంతోషం కోసమే పాఠశాలలోని ప్రతి విద్యార్థి జన్మదిన వేడుకలను



ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.పిల్లలు జ్ఞాన సముపార్జన కోసం అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు.టీచర్లు చెప్పిన అంశాలను పిల్లలు శ్రద్ధగా వినడం అలవాటు చేసుకొని,ఉన్నంతంగా ఎదగాలని ఈర్ల సమ్మయ్య సూచించారు.ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని,ఊషన్నపల్లి పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పిల్లల చదువు,సంస్కారం,సత్ప్రవర్తన,క్రమశిక్షణ,సకల కళలతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. సకల సౌకర్యాలతోపాటుగా,చక్కటి ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్న ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే పిల్లల్ని చదివించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి,గోపిశెట్టి సుప్రియ,తల్లిదండ్రులు, పిల్లలు,పలువురు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 15:(ప్రజాదర్బార్): భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం ఆహారం అందించాలి సిడిపిఓ చంద్రకళ

అడవిదేవులపల్లి ఏప్రిల్ 15 ప్రజాదర్బార్దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ చంద్రకళ పాల్గొని మాట్లాడారు పిల్లల భవిష్యత్తుకు పునాది పడే మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు.పిల్లల శారీరక,మానసిక అభివృద్ధి మైలురాళ్ళపై తల్లులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలు మొబైల్ ఫోన్ లకు అడిక్ట్ వడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ,వాటి వల్ల కలిగే నష్టాలను వివరించి,తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు.?బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని కోరారు.అనుబంధ పోషకాహారం ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు




పోషకాలతో కూడిన అనుబంధ ఆహారాన్ని అందించాలని,రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య,మండల విద్యాధికారి వరలక్ష్మి,మండల మెడికల్ ఆఫీసర్ అజహర్,మండల సూపర్వైజర్ నాగరాణి,ఏఎన్ఎం ముత్యాలమ్మ,వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు శోభ,మణెమ్మ,నారా యణమ్మ, రమాదేవి,కలకొండ రేణుక,ఆయాలు,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే.. కుటుంబానికి భరోసా

ఏటూరునగారం, ఏప్రిల్ 15(ప్రజాదర్బార్): సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా ఇస్తుందని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రం లోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన " అరైవ్ - అలైవ్ " కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలతో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణం చేసి కుటుంబానికి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సురక్షిత ప్రయాణం - కుటుంబానికి భరోసా :ఎస్సై శ్రీనివాసరావు,

అయిజ ఏప్రిల్ 15,(ప్రజాదర్బార్): జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణ కేంద్రంలో అయిజ పోలీస్ శాఖ 'అరైవ్ అలైవ్ – మన కుటుంబాలకు ఒక హామీ' పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ మరియు శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు చేపట్టింది. ఈ ప్రచారంలో భాగంగా వాహనదారులు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా నియమాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా వాహనం నడుపుతున్నప్పుడు సెల్ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరిస్తున్నారు. అలాగే వాహన సామర్థ్యానికి మించి ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ. "సురక్షితంగా




చేరుదాం – మన కుటుంబాలకు ఒక హామీ" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా పోలీస్ యంత్రాంగం కోరుతోంది, ఈ కార్యక్రమంలో అయిజ మండల ఎంఈఓ, మండల ఎంపీడీవో , జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ సిబ్బంది, కృష్ణవేణి హై స్కూల్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, ఏబీవీపీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# వాహనదారులు రహదారి నియమాలు పాటించాలి

# బాధ్యతతో వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించవచ్చు

## ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ ప్రతిమసింగ్



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 : ( ప్రజా దర్బార్ ) ప్రజల ప్రాణాల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యమని ఐజి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చు నని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం నాడు మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరైవ్ – ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటిపరీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలనీ,తూప్రాన్ కాలకాల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పకతీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజాగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్లో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

గద్వాల ఏప్రిల్ 15 ప్రజాదర్బార్: గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ +.రాములమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాములమ్మ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర కూడా చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, శాలువాలు అందించి ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేశారు. ఈ సన్మానం విద్యార్థులకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో విద్యపై అవగాహన పెరిగి, మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ +.రాములమ్మ, ఉపసర్పంచ్ సత్యమ్మ రాముడు,



మాజీ వీుజ శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలు పెద్ద ఎతున పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.

# స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు ఎంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ మహిళలకు స్వయం శిక్షణ ఉపాధి కొరకు మహిళ సంఘాలను ఆర్థికంగా ప్రోత్సహించడానికి ఇటీవల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.రూ 1,50,000, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ 1,00,000 రూపాయలు మొత్తం రూ 2,50,000 (రెండు లక్షల యాభై వేలు)ఆర్థిక సహాయాన్ని మహిళా సమైక్య గ్రూప్ సభ్యులకు అందజేశారు. ఈ డబ్బులతో గ్రూప్ సభ్యులు రూ 2,50,000లు విలువైన విస్తారాకులు తయారు చేసే యంత్రం, కుట్టు మిషన్లు 5,కుర్చీలు 50, కటింగ్ టేబుల్ కొనుగోలు చేశారు. నూతనంగా కొనుగోలు చేసిన యంత్రాలను బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా మీ స్వశక్తితో ఎదగాలని, స్వయం ఉపాధి రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. మహిళలు అభ్యున్నతికి తానూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమం లో సర్దార్ పటేల్ నగర్ సమైక్య లీడర్స్ ప్రేమలత, లలిత,శారద,తార, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ రావు, సతీష్, శ్రీకాంత్, ఇస్మాయిల్, ఉపేందర్, బాబురావు, జనార్ధన్, నవీన్, శ్రీకాంత్ యాదవ్, ఎల్లేష్,జగ్ మహేష్,గఫర్,మహిళ సమైక్య సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ధోబీఘాట్‌లో బోర్‌వెల్ మరమ్మత్తు పూర్తి



అల్వాల్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): అల్వాల్ ధోబీఘాట్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బోర్‌వెల్ మరమ్మత్తు సమస్య పరిష్కారమైందని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరంతర ప్రయత్నాలు, సంబంధిత అధికారులతో చేసిన ఫాలోఅప్ ఫలితంగా బుధవారం మరమ్మత్తు పనులు పూర్తవడంతో నీటి సరఫరా పునరుద్ధరించబడిందన్నారు. దీంతో స్థానిక ప్రజలకు ఉపశమనం లభించగా, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను వారు అభినందించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ చందు, వెంకటేష్, శ్రీను, లలిత, రాము, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై సమాజంలో చైతన్యం కలిగించాలి:.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 15(ప్రజాదర్బార్, ప్రతినిధి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అరైవ్ అలైవ్ వారోత్సవాలు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలో జయశంకర్ చౌరస్తా సమీపంలో విద్యార్థులచే భారీ మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాలు తమ పాటల ద్వారా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి పిల్లలందరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులతో కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాఠశాలలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులే రోడ్డు భద్రత నియమాలపై ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ లు అని, పిల్లలు మంచి విషయాలు చెబితే ప్రతి ఒక్కరు తప్పకుండా వింటారని అన్నారు. విద్యార్థులు తమ ఇండ్లలో తల్లిదండ్రులకు, సమాజంలోని వ్యక్తులకు ట్రాఫిక్ నియమాల గురించి చైతన్యం కలిగించాలన్నారు. తమ కుటుంబ సభ్యులు వాహనాలలో బయటకు వెళ్ళినప్పుడు, హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం వంటి రోడ్డు భద్రత విషయాలపై వివరించాలని తెలిపారు. విద్యార్థులు ఎవరు తగిన వయస్సు లేనిదే వాహనాలను నడుపరాదని సూచించారు. పలువురు విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగించేలా ఉపన్యాసాలు ఇచ్చారు. కలెక్టర్, అధికారులు, విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.

# జైనూర్లో జామియతే ఉల్మా చలి వేంద్రం ప్రారంభం -- వేసవి వేడిలో బాటసారులకు చల్లని నీటి సేవ

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 15: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బాటసారుల దాహార్తిని తీర్చేందుకు జామియతే ఉల్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ రవి కుమార్, జామియతే ఉల్మా జనరల్ సెక్రటరీ మౌలానా మెహ్రాజొద్దీన్,హాఫిజ్ సయ్యద్ మునీర్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో చల్లని తాగునీరు అందించడం ద్వారా బాటసారులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి చలివేంద్రాలను మరింతగా ఏర్పాటు చేయాలని సూచించారు.జామియతే ఉల్మా సభ్యులు మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరం ఉన్నప్పుడు మాత్రమే బయటకు రావాలని, ఎండ వేడి నుంచి రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. మరో వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సన్రైజ్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ జమీల్,మాజీ ఎంపిపి అబ్దుల్ రషీద్,యువజన నాయకుడు అజ్జు లాలా,అబ్దుల్ రహీం, వార్డు సభ్యులు షఫీక్ అన్సారీ, షేక్ ఆరిఫ్, జామియతే ఉల్మా సభ్యులు, యువజన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

హన్మకొండ ప్రజాదర్బార్ ఏప్రిల్ 15: టిబి ముక్త్ భారత్ అభియాన్ ఫేస్-2 కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో 100 నిక్షయ్ పోషణ కిట్లను టీబీ పేషెంట్లను వారి కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య బుధవారం పంపిణీ చేసారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవా లని అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలపడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఫేస్ -2 లో భాగంగా 14 సంవత్సరాలు పైబడిన వారిని టీబీ లక్షణాలు ఉ న్నట్లు అనుమానం ఉన్న వారిని కూడా మొబైల్ ఎక్రే ద్వారా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని అ న్నారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికా రి డాక్టర్ హిమబిందు, సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ ప్రసిడెంట్ పి బాలస్వామి రెడ్డి, సెక్రెటరీ హెచ్ ప్రభా కర్, కమిటీ సభ్యులు, సిబ్బంది వై భాస్కర్,సదానందం, విజయ కుమారి,,జిల్లా టిబి కోఆర్డినేటర్లు కిరణ్ , నగేష్,




సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్ శ్రీనివాసు, సతీష్, హెల్త్ విజిటర్స్ అంజమ్మ,సునీత పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ కుటుంబాలకు ఒక వరం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్.

## టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి-తాళ్లూరి రాయల్ సంస్మరణ సభ

తొర్రూరు ఆర్.సి ఇంచార్జ్ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అంటే కేవలం ఉపాధ్యాయ సంఘం మాత్రమే కాదని ఒక కుటుంబం అని తాళ్లూరి రాయల్ మరణం యూటీఎఫ్ సంఘానికి తీరని లోటని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎ మురళీకృష్ణ అధ్యక్షతన టిఎస్ యూటీఎఫ్ తొర్రూర్ మండల కార్యదర్శి తాళ్లూరి రాయల్ సస్మరణ సభకు హాజరై నివాళులు అర్పించి రవి మాట్లాడుతూ యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే సామాజిక స్పృహ కలిగిన సంఘంగా తెలంగాణ రాష్ట్రంలో "ఒక్కరికోసం అందరూ - అందరికోసం ప్రతిఒక్కరు" అనే నినాదంతో 2023 జులై 1 నుండి అర్ధాంతరంగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నదని అన్నారు. ఇప్పటి వరకు 55 మంది ఎఫ్ డబ్ల్యూ ఎస్ సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులు మరణించారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 6 లక్షల చొప్పున 3 కోట్ల 30 లక్షలు ఆర్థిక సహాయం అందజేయబడింది అన్నారు . రాయల్ కుటుంబ సభ్యులకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి మరణించిన వెంటనే అధికారులు అంత్యక్రియలకు రూ 20 వేలు చెల్లించాలనే జీవో ఉన్నప్పటికీ కనీసం అంత్యక్రియలకు చెల్లించాల్సిన రూపాయలు కూడ చెల్లించే స్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. మరణించిన ఉపాధ్యాయులు,




ఉద్యోగులకు చెల్లించాల్సిన టిఎస్ జి ఎల్ ఐ, జీపీఎఫ్, గ్రాట్యూటీ, కమ్యూటేషన్ అన్ని రకాల బెనిఫిట్స్ కాలయాపన చేయకుండా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూర్ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ సోమ రజని రాజశేఖర్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘం మరణించిన సభ్యుల కుటుంబాలకు ఇంత ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. వారి సమస్యలకోసం, హక్కుల కోసమే మాట్లాడుతారు కానీ ఇంత మంచి పని చేయడం చాలా సంతోషం, దీనిని అందరూ ఉ పాధ్యాయులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు మల్లారెడ్డి ,సోంబాబు మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య, తొర్రూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ ,మాజీ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ ,ఉపాధ్యక్షులు నామా వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య ,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా కన్వీనర్ హుస్సేన్ ,జిల్లా కార్యదర్శులు హరినాయక్ ,జిల్లా ఆడిటర్ సంజీవ , జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ భిక్షపతి ,మండల అధ్యక్షులు ఎండి రఫీ ,ప్రధాన కార్యదర్శి చైతన్య ,మండల కార్యదర్శులు మహేందర్ ,మమత మహేష్ ,పల్లవి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, యాకయ్య ,వంశీకృష్ణ ,వెంకన్న ,రంజిత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థుల చేయూతతో వివాహం

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్,ఏప్రిల్ 15:మండలంలోని మార్లవాయి గ్రామంలో ఆదివాసి సమాజం మరోసారి ఆదర్శప్రాయమైన నిర్ణయంతో ముందుకొచ్చింది. గ్రామానికి చెందిన ఆడ సోనేరావ్ వివాహాన్ని సమిష్టిగా నిర్వహిస్తూ గ్రామస్థులు ఆర్థిక సహాయం అందించి ఒక మంచి సామాజిక సందేశాన్ని ఇచ్చారు.ప్రస్తుత కాలంలో పెళ్లిళ్ల పేరుతో అధిక ఖర్చులు,ఆడంబరాలు, పనికిరాని కానుకలు, బహుమతులపై వృథా వ్యయం పెరుగుతున్న తరుణంలో ఈ సంప్రదాయానికి చెక్ పెట్టాలని గ్రామస్తులు నిర్ణయించారు. ఈ క్రమంలో వివాహానికి అవసరమైన ఖర్చును అందరూ కలిసి భరిస్తూ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక కుటుంబానికి పరిమితం చేయకుండా ఈ సంవత్సరం నుంచి అన్ని ఆదివాసి గూడాల్లో అమలు చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించడం విశేషం. ఈ చర్యతో ఆదివాసి సమాజం ఇతర వర్గాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.ఆర్థికంగా బలపడుతూ, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం కాలానుగుణ అవసరమని పెద్దలు పేర్కొన్నారు.ఆదివాసి సంప్రదాయాల్లో భాగంగా పూర్వం నుంచే కట్నాలు, కానుకలు లేకుండా వివాహాలు జరపడం ఒక గొప్ప సంస్కృతి.అదే సంప్రదాయాన్ని నేటి యువత కొనసాగించడం శుభపరిణామంగా భావిస్తున్నారు. ఇలాంటి మంచి సంప్రదాయాలు కొనసాగడం ఆనందకరమని గ్రామ పటేల్ మాణిక్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవారి భగవంతరావు, నాగుబాయి, హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు,మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బలపై జాగ్రత్తలు

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 15:మండలంలో పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో వడదెబ్బల నివారణపై ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో పవర్గూడ పంచాయతి పరిధిలోని కోలాం గూడలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటి జిల్లా కోఆర్డినేటర్ ఆడ వెంకటేష్ మాట్లాడుతూ ఎండల కాలంలో ప్రజలు తప్పని సరిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉ ండటం, తరచూ నీరు తాగడం, తేలికపాటి మరియు పోషకాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసుకోవడం ద్వారా వడదెబ్బల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వ క్రియేషన్స్ విశ్వేశ్వర రావు సహకారంతో అందించిన బోరోప్లస్ సబ్బులు,హిమామి జండుబాములను పిల్లలు మరియు మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మయూర్ ఫోటో స్టూడియో నిర్వాహకులు సింధే రాజు, గ్రామ పెద్దలు,మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు కరీంనగర్ లోని కోట రెజోనెన్స్ విద్యార్థులకు రావడం గర్వకారణం

## - విద్యార్థుల అభినందన సభలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం -కరీంనగర్లో కోట రెజోనెన్స్ జూనియర్ కళాశాల బ్రాండ్ ఇమేజ్ గా మారింది -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

ప్రజాదర్బార్,కరీంనగర్ : కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ కు ఇంటర్ ఫలితాల ద్వారా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిందని ఇది కరీంనగర్ కు గర్వకారణమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు కరీంనగర్ లోని రేకుర్తి లో గల కెపిఎస్ హైస్కూల్లో కోట రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు వచ్చిన సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు కరీంనగర్లో అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ప్రపంచంలో చదువును మించిన ఆయుధం లేదని కష్టపడి చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారని కోట విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు మరో అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన అంజిరెడ్డి కరీంనగర్ కు రాష్ట్రస్థాయిలో కీర్తి తీసుకురావడం మనందరికీ గర్వకారణం అన్నారు ఫలితాలు రావడానికి ఇంకా టైం పడతది అనుకున్నా ఒక యజ్ఞంలా కృషిచేసి తొందరలోనే ఫలితం వచ్చేలా కృషిచేసిన డాక్టర్ డి అంజిరెడ్డి ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పరంపర కొనసాగించాలని కోరారు కోట ఇన్స్టిట్యూట్ అనేది ఇప్పుడు కరీంనగర్లో బ్రాండ్ ఇమేజ్ గా మారిందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు రాబోయే రోజుల్లో నెంబర్ వన్ గా కరీంనగర్ను తీర్చిదిద్దాలనే దానికి కోట విద్యాసంస్థలు బాటలు వేశాయని అన్నారు మరో అతిథి ట్రస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి యొక్క క్రమశిక్షణ అతనిని బ్రాండ్ ఇమేజ్కు దగ్గరగా తీసుకు వెళ్లిందని అన్నారు కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగానే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు రాష్ట్రస్థాయిలో ఫస్ట్ మార్క్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కే సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలోజి రోషిని 993 , బైపిసి ప్రథమ సంవత్సరంలో పి శరణ్య438 లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు అందించి పూల గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ కరెంటు కార్మికులారా ప్రజా పాలనలో సమ్మెలు వద్దు సమస్యలు చర్చతో పరిష్కరించుకుందాం రండి, ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,15, జగదిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో ఐ ఎన్ టి యు సి కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశశీలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికులు తన ఉద్యోగాలను లెక్కచేయకుండా పోరాటం చేసి తెలంగాణ సాధిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీలో యూనియన్ లేకుండా రద్దుచేసి ఆర్టీసీ ఉనికిని కాల రాసిన చరిత్ర కెసిఆర్ గారిదని అన్నారు ప్రజా పాలనలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉన్నారని రావలసిన డి డి ఎ కూడా ప్రకటించడం జరిగిందని అన్నారు ప్రభుత్వ కార్మిక ప్రజా సంక్షేమాలు చూసి ఓర్వలేని వారు సమ్మెకు ప్రేరేపిస్తున్నారని వారి మాటలు నమ్మి సమ్మెలోకి పోవద్దని కార్మికులకు పిలుపునిచ్చారు కరెంటు కార్మికులు సమ్మెకు వెళ్లడం గత టిఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు విధానాలు విద్యుత్ కార్మికులకు ఇబ్బందులు పెరిగినాయని కేంద్ర ప్రభుత్వం బిజెపి విద్యుత్తును ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తుందని కార్మికుల కోసం చట్టాలు తెచ్చి కార్మికులకు హక్కులను కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్మిక పాలనలో సంక్షేమ పీఠానికి కార్మికులకు పెద్దపీట వేస్తుందని అన్నారు రెచ్చగొట్టే వారి మాటలు కార్మికులు వినకుండా సమన్వయం పాటించి ఆర్టీసీ విద్యుత్ కార్మికులు ప్రభుత్వంతో చర్చించి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం ఆర్టీసీలో ప్రభుత్వం యూనియన్ గుర్తింపు ఎన్నికలు పెట్టి కార్మికులకు న్యాయం చేస్తుందని ప్రజా పాలనలో ఆందోళన చెందవద్దని కార్మికులను కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల ఆర్టీసీ డిపో కార్మికులను ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను జాతీయ కార్యదర్శి డాక్టర్ బుధాల అమర్ బాబు ప్రధాన కార్యదర్శి ఐలయ్య ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడి ఆర్టీసీ కార్మికులను ఐ ఎన్ టి యు సి( ఆర్) కలుస్తుందని తీర్మానించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని కార్మికులకు హామీ ఇచ్చారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ మెదక్ జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు యాదగిరి రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాల రాజు వివిధ డిపో కార్మికులు కరెంటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు,




# అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ప్రారంభించిన పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్

మహదేవపూర్,ప్రజాదర్బార్,ఏప్రిల్ 15,జిల్లాలో రైతులకు మద్దతు ధర (మీఫ్రా) సమర్థంగా అందించేందుకు ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునే దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ తెలిపారు.బుధవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో 24 గంటలు నిరంతర పహారా నిర్వహిస్తాయని వెల్లడించారు.జిల్లా రైతుల ప్రయోజనాలను కాపాడడం వారికి న్యాయమైన మద్దతు ధర లభించేలా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా పటిష్ట నియంత్రణ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.అంతరాష్ట్ర చెక్‌పోస్టు ద్వారా వాహనాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించబడతాయని, నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, ఎస్.ఐ తమాషా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీజ, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు సురేందర్ రెడ్డి, రాజు, గ్రామ పరిపాలన అధికారి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం..

# సురక్షితంగా ఇంటికి చేరుదాం..!

## - అర్రైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు - రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం ఎస్పీ పిలుపు - ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

ములుగు, ఏప్రిల్.15 (ప్రజాదర్బార్)జిల్లా లైశీలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లా ఎస్ పి కేకన్ సుధీర్ రామనాథ్ ఈ రోజు ములుగు మండలంలోని బండారుపల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్ మరియు పస్రా లోని ఎస్ఎస్ గార్డెన్స్ లో మెరిట్ స్కూల్ మరియు సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మొత్తం సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ ఇంట్లోని పెద్దలకు, పక్కింటి వారికీ తమ స్థానిక ప్రాంతాల్లో ని వ్యక్తులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పోలీస్ శాఖ రవాణా శాఖ ఇతర శాఖలు సంయుక్తంగా ఈ



ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంట్లో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి నందు ములుగు సి ఐ సురేష్, ఎస్ ఐ బుట్ట చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొనగ, పస్రా నందు పస్రా సి ఐ దయాకర్ పస్రా ఎస్ ఐ తాజుద్దీన్ పి ఎస్ ఐ ఆంజనేయులు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# "మన ఊరు -- మన భద్రత -- మన బాధ్యత"

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 15. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచులకు, కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నియంత్రణ మరియు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రాష్ట్రంలో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోడ్డు



భద్రత, నేరాల నివారణపై సర్పంచులు మరియు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. యువతలో సానుకూల మార్పు తీసుకురావడంలో గ్రామ స్థాయి నాయకత్వం కీలకమని పేర్కొంటూ, సర్పంచులు ముందుండి యువతను సరైన దిశలో నడిపించాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న వారి వివరాలను పోలీసులకు తెలియజేసి సమాజాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో వాటి ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

ఇల్లెందు ప్రతినిధి ఏప్రిల్15( ప్రజాదర్బార్ ): ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ ఐసిడిఎస్ భవన్ లో బుధవారం అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలకు పోషక ఆహారం అందించడంలో మంచి గుణాలు అలవర్చడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమైనదన్నారు. పిల్లలకు గర్భిణీలకు పోషకాహారం అందించడం ప్రతి పని పారదర్శకంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించడం శుభ పరిణామన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలని బలోపేతం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పిల్లవాడు బడిబాట పట్టాలన్న దానికి మూల కారణం అంగన్వాడీ టీచర్లు అని కొనియాడారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు అన్ని కుడా ప్రజా ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని త్వరితగతిన వారి సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతాయనీ తెలిపారు. గర్భిణీలకు పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందించి పారదర్శకత పాటించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.పంపిణీ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపాలిటి చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, ఇల్లందు మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలు పాయం స్వాతి, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు మున్సిపాలిటి కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, మిట్టపల్లి సర్పంచ్ గుగులోతు నాగార్జున్, నాయకులు బోళ్ళ సూర్యం, తాటి భిక్షం, స్థానిక ఉప సర్పంచ్ ఈశ్వరమ్మ, వార్డు మెంబర్లు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ కోసం రోడ్డెక్కిన కొందుర్గు వినియోగదారులు!

కొందుర్గు ఏప్రిల్ 15(ప్రజాదర్బార్):-రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రరూపం దాల్చింది. గ్యాస్ కోసం రోజులు గడుస్తున్నా సిలిండర్లు అందకపోవడంతో విసిగిపోయిన గృహ వినియోగదారులు బుధవారం రోడ్డెక్కి నిరసనకు దిగారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా పరిగి రోడ్డుపై బైఠాయించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు."ప్రభుత్వం గ్యాస్ కొరత లేదంటోంది... కానీ మాకు మాత్రం వారాల తరబడి సిలిండర్ దొరకడం లేదు. ఇదేంటి పరిస్థితి?" అంటూ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందుర్గు మండల కేంద్రంలోని భవాని గ్యాస్ ఏజెన్సీ వద్ద గత 10--15 రోజులుగా సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వంటగ్యాస్ కోసం మహిళలు, వృద్ధులు, ఉద్యోగస్తులు ప్రతిరోజూ గంటల తరబడి ఏజెన్సీ చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో ఆగ్రహం రగిలింది. చివరకు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ ఆందోళనతో పరిగి--షాద్‌నగర్ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కొంతసేపు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఇదే సమయంలో "ఇతర ప్రాంతాల్లో గ్యాస్ సులభంగా లభిస్తోంది... కానీ ఇక్కడ మాత్రం ఎందుకు అందడం లేదు?'' అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గృహ వినియోగదారులకు అందని గ్యాస్, హోటళ్లు, రెస్టారెంట్లకు ఎలా చేరుతోంది అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో చమురు, గ్యాస్ సరఫరాలపై ప్రభావం చూపుతున్న పరిణామాలు కూడా కొరతకు కారణమని కొందరు చెబుతున్నా, స్థానికంగా సరఫరా వ్యవస్థలో లోపాలే ప్రధాన కారణమని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ పనులు వదిలి గ్యాస్ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. "రోజులు గడుస్తున్నా గ్యాస్ రాకపోవడంతో ఇంట్లో వంటలు చేయడం కష్టమవుతోంది" అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణ చేయాలని, ఏజెన్సీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉంచి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు."గ్యాస్ అందించండి... మా కష్టాలు తీర్చండి" అంటూ వినియోగదారులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతూ నిరసనను ముగించారు.



# యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రజాపాలన
## - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.




మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన ఉదయం 9:30 గంటలకు మండల స్థాయిలో మండల సభలు ఘనంగా నిర్వహించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు అమలు, తీసుకోవాల్సిన చర్యలు, మండల, పట్టణ, వార్డు, గ్రామస్థాయిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ అవసరం ఉన్న పనుల గుర్తింపు తదితర అంశాలపై ప్రభుత్వం తెలిపిన విధంగా సభలు ఏర్పాటు చేయాలని, ఈ సభలకు గౌరవ ప్రజాప్రతినిధులను, మండల సమైక్య బృందాల సభ్యులను, యువతి, యువకులను ప్రజలందరినీ ఆహ్వానించాలని, వేదిక ప్రాంగణంలో త్రాగునీరు, స్నాక్స్, ఫ్యాన్లు, కూలర్లు తదితర సౌకర్యాలను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రదర్శన నిమిత్తం ప్రత్యేక చర్యలు వీడియో, ఆడియో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకించి రోడ్డు భద్రత అరైవ్- అలైవ్, రోడ్ సేఫ్టీ హెల్మెట్, సీట్ బెల్ట్, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు, రోడ్ సేఫ్టీ గ్రామ, మండల, పట్టణ, వార్డు కమిటీల నియామకం చేసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. గత గ్రామసభలలో గుర్తించిన అభివృద్ధి సమస్యల పరిష్కారం ఎంతవరకు జరిగింది అనే అంశం, చర్చించాలని, ముందస్తు రానున్న రోజుల్లో అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన అంశాలపై తీర్మానాలు చేయడం, యాక్షన్ ప్లాన్ రెడీ చేసి పక్కా ప్రణాళికతో మండల సభలను నిర్వహించాలని ఆదేశించారు. రానున్న వేసవి నేపథ్యంలో హిట్ వే, త్రాగునీరు సరఫరా చేయుటకు తీసుకుంటున్న యాక్షన్ ప్లాన్ ను ప్రజలకు చదివి వినిపించాలని, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఆరోగ్య సూచనలపై సంబంధిత సిబ్బంది కరపత్రాలు, నివేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్దిదారులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం, కామన్ డైట్ మెనూ, సన్న బియ్యం బోనస్, (10) థీమ్స్, 6 గ్యారంటీలు, నూతనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా ప్రదర్శన, సంబంధిత అన్ని విభాగాల సమన్వయంతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సభను నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఒ హరిప్రసాద్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మిషన్ భగీరథ ఇంజనీర్, తదితరులు పాల్గొన్నారు.

# వడగాల్పులపై అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్

నిర్మల్, ఏప్రిల్ 15(ప్రజాదర్బార్, ప్రతినిధి)జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సాధారణ స్థాయికి మించి 1.5సె నుండి 3.5సె వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని, జిల్లాలో వచ్చే వారం రోజుల పాటు వేడి గాలులు (హీట్‌వేవ్) ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.పట్టణాలు, గ్రామాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద అవసరమైన ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రెడ్‌క్రాస్ వంటి సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.చలివేంద్రాల్లో ప్రజలకు తాగునీటితో పాటు ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ప్రజలు తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు.జిల్లాలో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి అమలు చేయాలని, ప్రదేశాల వారీగా వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ (×వీణ) వెబ్‌సైట్ ద్వారా నిరంతరం పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు అప్రమత్తంగా ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, డీహైడ్రేషన్ చికిత్సకు అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన
## - ట్రాఫిక్ నియమాలు పాటించండి, సురక్షితంగా ప్రయాణించండి- ఎస్పీ పరితోష్ పంకజ




పటాన్ చెరు, ఏప్రిల్ 15, (ప్రజాదర్బార్): ట్రాఫిక్ నియమాలు పాటించండి, సురక్షితంగా ప్రయాణించండని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వాహనదారులకు సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతపై అయన అవగాహన కల్పించారు. బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిగామ గ్రామంలో ఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజుల పాటు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన తప్పనిసరి అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. అతివేగం క్షణకాలం ఆనందాన్ని కలిగించినప్పటికీ, ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబం ఎంతటి కష్టాల్లో పడుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. గమ్యాన్ని చేరుకోవడం ఎంత ముఖ్యమో, దానిని సురక్షితంగా చేరుకోవడం అంతకంటే ముఖ్యమని తెలిపారు. ప్రత్యేకంగా యువతపై దృష్టి సారిస్తూ, కొత్త, కొత్త బైకులు ఉన్నప్పటికీ హెల్మెట్ ధరించకపోవడం, జుట్టు చెడిపోతుందనే కారణాలతో నిర్లక్ష్యం చేయడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఏ పరిస్థితుల్లోనూ హెల్మెట్ లేకుండా ప్రయాణించకూడదని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించకూడదని సూచించారు. ఈ సందర్భంగా యువతకు ఐఎస్ఐ గుర్తింపు పొందిన హెల్మెట్లు పంపిణీ చేశారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎస్ఎస్సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, భానూర్ ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ శివానందం, నంది గామ సర్పంచ్ విక్రమ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, డ్వాక్రా సంఘాల మహిళలు, పరిశ్రమల ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు మరియు యువత పాల్గొన్నారు.



# పాదచారుల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతో కీలక,

జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,15, పాదచారుల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ అన్నారు బుధవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం లక్ష్యంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. అని అన్నారు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఇక యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంపొందించుకోవడంతో పాటు

# సింగరేణిలో మత సామరస్యం

## కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో ఘనంగా 'ఈద్ మిలాప్'

కొత్తగూడెం, ఏప్రిల్ 15 /ప్రజా దర్బార్ సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్ షాప్ ఉద్యోగులు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. బుధవారం ఏరియా వర్క్ షాప్ నందు 'ఈద్ మిలాప్'లిలి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వర్క్ షాప్ హెచ్.ఓ.డి జె. క్రిస్టఫర్ నేతృత్వంలో, ఫిట్ కార్యదర్శి ఎం.డి. సత్తార్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో వివిధ మతాలకు చెందిన కార్మికులు, అధికారులు పాల్గొని "మనమంతా ఒక్కటే" అనే చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన గుంటూరుకు చెందిన లిలిఅబ్దుల్ రెహమాన్‌లిలి మాట్లాడుతూ.. పవిత్ర ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి మారుపేరని పేర్కొన్నారు. సృష్టికర్త అందరికీ గాలి, నీరు, ఆహారాన్ని సమానంగా ఇస్తున్నప్పుడు, మనుషుల మధ్య విభేదాలు ఎందుకని ప్రశ్నించారు. నిజమైన దైవచింతన కలిగిన వారు సాటి మనిషిని ఎన్నడూ బాధపెట్టరని, మానవత్వమే అసలైన భక్తి అని ఆయన ఉద్ఘాటించారు. సింగరేణి ఐక్యతకు ఆదర్శం: యాక్టింగ్ జీఎం ఎం. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్న యాక్టింగ్ జనరల్ మేనేజర్ ఎం. నరసింహారావు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు కులమతాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. "నేను మాత్రమే బాగుండాలి" అనే స్వార్థం వీడి, "మనమంతా బాగుండాలి" అనే విశాల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు గట్టయ్య మాట్లాడుతూ.. వర్క్ షాప్‌లో దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ అని తెలిపారు. ముస్లిం సోదరులు అందరికీ తియ్యని 'షీర్ కుర్మా' పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజి. ఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం సూర్యనారాయణ రాజు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, ఇక్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, ఇంజనీర్లు బి.శంకర్, టి అనిల్, ఏ ఉపేందర్ బాబు, నాయకులు ఎం. మధు కృష్ణ, ఎస్. రామచంద్రరావు, రమేష్ బాబు, జాన్ కేనేడీ మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అప్రెంటిస్ కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రీ గ్రాడ్యుయేషన్ డే ఫేర్వెల్ పార్టీ

జగిత్యాల, ఏప్రిల్ 15,(ప్రజాధర్బార్)జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామం లోని యంపిపిఎస్ నందు యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకున్నారు. అనంతరం ఐదవ తరగతి పూర్తి చేసిన వారికి నాలుగో తరగతి విద్యార్థులచే ఫేర్వెల్ పార్టీ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.స మావేశంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు పిల్లల్ని చేర్పించాలని అని కొరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఎస్సై చేతుల మీదుగా బడిబాట పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. అదేవిధంగా పేరెంట్స్ అందరు కూడా తమ పిల్లల నడవడికపై ఒక కన్నేసి ఉంచాలని వారిని సక్రమమైన మార్గంలో నడిపే బాధ్యత తీసుకోవాలని కోరారు చివరగా పాఠశాల విద్యార్థులతో అధికారులు అందరూ కలిసి నెల పై కూర్చొని సహపంక్తి భోజనం చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మీనరసయ్య,మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ గుయ్య అంజన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సురేందర్, మేడిపల్లి మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హమీద్, భూమ రెడ్డి, తోటి తిరుపతి రెడ్డి , డాక్టర్ మురళి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు మేళం..అమలు శూన్యం

## - కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసిన కేటీఅర్

### - డిక్లరేషన్లు,గ్యారెంటీలు మాటల్లోనే

మేడిపల్లి,ఏప్రిల్15(ప్రజా దర్బార్) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకు పెరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. బుధవారం పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఘాటైన విమర్శలు గుప్పించారు.ఈ సభకు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడకు చెందిన నాయకులు కౌడె పోచయ్య,ఆకుల మధుకర్‌లను కేటీఆర్ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ బలోపేతానికి ఇలాంటి చేరికలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.అనంతరం ప్రసంగించిన కేటీఆర్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు విస్తృత హామీలు ఇచ్చారని గుర్తుచేశారు.ఆరు గ్యారెంటీలు,మహిళలకు తులం బంగారం,విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు వంటి పథకాలు ప్రకటించారు,కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవి ఎక్కడ కనిపిస్తున్నాయని ప్రశ్నించారు. మూడేళ్లు గడిచినా గ్యారెంటీల అమలుపై స్పష్టత లేకపోవడం ప్రజల్లో నిరాశను పెంచుతోందన్నారు.పేదలకు ఇళ్ల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షలాది మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి గృహ వసతి కల్పించామని, భూముల విలువలు పెరిగి ప్రజలకు లాభం చేకూరిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త ఇళ్ల నిర్మాణం జరగకపోగా ఇప్పటికే ఉన్న ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని, తరచూ పవర్ కట్‌లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.నగరాల్లో దోమల నివారణ చర్యలు కూడా సక్రమంగా చేపట్టడం లేదని ఫాగింగ్ కార్యక్రమాలు పేరుకే పరిమితమయ్యాయని విమర్శించారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉప్పల్ కారిడార్ పనులు సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ పూర్తి కాలేదని ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.అసెంబ్లీ సీట్ల పెంపు అంశంపై కూడా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌కు తమ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ, డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశాలపై ఆందోళన వ్యక్తం చేశారు.మొత్తానికి నగరాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,క్యామ మల్లేష్,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజోలిలో.. ఎస్బిఐ ఏర్పాటు కు బ్యాంక్ రీజనల్ మేనేజర్ పరిశీలన.

అలంపూర్ నియోజకవర్గం ఏప్రిల్ 15 ప్రజా దర్బార్ మేజర్ గ్రామపంచాయతీ, మరియు మండల కేంద్రమైన రాజోలిలో "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" బ్రాంచ్ ఏర్పాటుపై ప్రత్యేక అధికారి ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రవీంద్రనాథ్ రెడ్డి భవనాలను పరిశీలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై శ్రీ భ్రమరాంబిక అడివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణమునందు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు బ్యాంక్ సేవలలో ఇబ్బంది కలగకుండా రాజోలిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను ఏర్పాటు చేయాలని ప్రత్యేక అధికారి ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రవీంద్రనాథ్ రెడ్డి కి గ్రామస్తులు విన్నవించడం జరిగింది .ఈ సమావేశానికి ముందుగా రీజినల్ మేనేజర్ రవీంద్రనాథ్ రెడ్డి శ్రీ భ్రమరాంబిక అడివేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ మరియు పురోహితులు ఆధ్వర్యంలో ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మండల తహసిల్దార్ తో ఆయన కలిసి వివరాలు సేకరించినట్లు తెలిసింది. ప్రత్యేక అధికారి ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రవీంద్రనాథ్ రెడ్డి వెంట.. సుధాకర్ రెడ్డి ,నీల ప్రసాద్, సూరే తుకారాం, జయరాములు గౌడ్, నబిసా, కోల్కార్ రహీం, చేనేత కార్మికులు, వ్యాపారవేత్తలు తదితరులు ఉన్నారు.

# గ్యాస్ సిలిండర్లపై పర్యవేక్షణ కరువు

**--చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు--యదేచ్ఛగా డొమెస్టిక్ సిలిండర్ పెట్టుకొని దందా చేసుకుంటున్న వీధి వ్యాపారులు--అక్రమ రవాణా, నల్లబజారు పెరుగుదలతో వినియోగదారులపై తీవ్ర ప్రభావం--వినియోగదారుల వేదనను తెలియజేస్తున్న వాస్తవ సంఘటనలు.**





జగిత్యాల, ఏప్రిల్15, (ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణంలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా, నల్లబజారు విక్రయాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్యాస్ సరఫరాలో లోపాలు, అధికారుల నిర్లక్ష్యం కలిసి ఈ సమస్యను మరింత తీవ్రంగా మారుస్తున్నాయి. సాధారణంగా మార్కెట్లో వాణిజ్య సిలిండర్ ధర రూ. 2,166, గృహవినియోగ సిలిండర్ ధర రూ. 984గా ఉండగా, అక్రమంగా వీటిని అధిక ధరలకు బయట వ్యక్తుల వద్ద తీసుకుని వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారులు వాణిజ్య సిలిండర్ను రూ. 3,000 వరకు, గృహ సిలిండర్ను రూ. 2,000 వరకు అమ్ముతూ కొందరు దందా సాగిస్తున్నారు. ఈ పరిస్థితి సామాన్య వినియోగదారులకు తీవ్రమైన ఆర్థిక భారం అవుతోంది. గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత మిగతా3 రోజులలో వస్తుంది అలాగేసకాలంలో డెలివరీ జరగకపోవడం వినియోగదారులకు పెద్ద సమస్యగా మారింది. అసలే గ్యాస్ వచ్చిన తరువాత 45 రోజులకు వస్తున్న తరుణంలో విధి వ్యాపారులకు ఎలా లభిస్తుంది అనేది ఆలోచించాలిసిన విషయం బుకింగ్ చేసిన 10 నుంచి 15 రోజులు గడిచినా సిలిండర్ ఇంటికి రాని పరిస్థితులు నెలకొన్నాయి.. అత్యవసర సమయంలో కూడా గ్యాస్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని అక్రమ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుని, అధిక ధరలకు సిలిండర్లను విక్రయిస్తున్నారు. దీనిపై పౌర సరఫరా అధికారికి ఫోన్ చేస్తే స్పందించకుండా వున్నారు సంబంధిత ఏజెన్సీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదు. పౌర సరఫరాల శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు కనిపించలేదు. గ్యాస్ కొరత పేరుతో కొందరు అక్రమంగా సిలిండర్లను దాచిపెట్టి, అవసరమైనప్పుడు అధిక ధరలకు విక్రయిస్తున్నా రు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం, డెలివరీ వ్యవస్థలో అవినీతి, ఏజెన్సీలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. సాంకేతికంగా బుకింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ, దాని అమలు సక్రమంగా జరగకపోవడం సమస్యను మరింత పెంచుతోంది. ఈ సమస్యను నియంత్రించాలంటే అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం, అక్రమంగా సిలిండర్లను విక్రయిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలి. గ్యాస్ డెలివరీ వ్యవస్థను పారదర్శ కంగా మార్చి, ప్రతి బుకింగ్కు సంబంధిం చిన వివరా లను వినియోగదారులకు స్పష్టంగా తెలియజే యాలి. ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం. ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి. వరంగల్లో గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా సామాన్య ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సరఫరా లోపాలు, అధికారుల నిర్లక్ష్యం కలిసి సమస్యను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?

మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్ ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..: వాల్ నట్స్‌లో ఆల్ఫా-లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్ల ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్ల కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కండరాల పనితీరుకు..: వాల్ నట్స్‌లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నిషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



# సోలార్ అంగన్వాడీల దిశగా అడుగులు వేయాలి

**- బోధనలు కాదు ఆచరణలో పెట్టాలి - అంగన్వాడి టీచర్ల ఇంటి వద్ద కూరగాయలు పెంచాలి - మూడు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరు - మెదక్ ఎంపీ రఘునందన్ రావు**




నర్సాపూర్, ఏప్రిల్ 15: ( ప్రజా దర్బార్ )సోలార్ అంగన్వాడీల దిశగా అడుగులు వేయాలని, ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద సోలార్ ప్లేట్లు అమర్చాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో పాటు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీ రాజుయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ యుద్ధం నీతి సూత్రాలను నేర్పించిందని, స్వయం ఉత్పత్తిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో సోలార్ ప్లేట్లను అమర్చుకొని విద్యుత్ ను ఉత్పత్తి చేయాలని ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. ఆకుకూరలను కేవలం అంగన్వాడీ కేంద్రాలలోనే పెంచడం కాకుండా ప్రతి అంగన్వాడీ కార్యకర్త వారి ఇండ్లలో పెంచి ఆచరణలో పెట్టాలన్నారు. గౌతమ బుద్ధుడు చెప్పినట్లుగా బోధనలు చేయడం కాదు ఆచరణలో పెట్టాలి అనే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆచరించాలన్నారు. పాతకాలపు ఆకుకూరలు మార్కెట్లలో అంతరించిపోయాయని, వాటిని పునరుద్ధరించాలని సూచించారు. సోలార్ విద్యుత్ తో ఇండక్షన్ స్టవ్ లను వాడడం మూలంగా గ్యాస్ సమస్య తీరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ కోరిక మేరకు నర్సాపూర్ పట్టణంలో మూడు అంగన్వాడీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిడబ్ల్యుఓ హేమ భార్గవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్లు మినికే నర్సమ్మ, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా సమాఖ్య ద్వారా లర్నింగ్, వన్ స్టాప్ ఫెసిలిటి సెంటర్ అభివృద్ధి పై కార్యాచరణ:స్టేట్ సెర్ప్ సీనియర్ మేనేజర్ డి. కల్పన



జగిత్యాల, ఏప్రిల్15,(ప్రజాధర్బార్)తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్యల ద్వారా స్వశక్తి సంఘాల సభ్యులకు లర్నింగ్,వన్ స్టాప్ ఫెసిలిటి సెంటర్ అభివృద్ధి పై జిల్లా సమాఖ్య సభ్యులు,జిల్లా సెర్ప్ సిబ్బంది తో సమీక్ష సమావేశాన్ని స్టేట్ సెర్ప్ స్టేట్ సెర్ప్ సీనియర్ మేనేజర్ డి. కల్పన జిల్లా డి. ఆర్. డి.ఓ కార్యాలయం లో నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ లో నిర్మిస్తున్న జిల్లా సమాఖ్య కార్యాలయ సముదయాన్ని జిల్లా డి ఆర్ డి ఓ యం.రఘువరణ్,ఈ ఈ పి ఆర్ లక్ష్మణరావు ,అడిషనల్ డి ఆర్ డి ఓ పి. సునీత తో కలిసి పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలల్లో మహిళా శక్తి భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణాలు చేయడం జరుగుతుందని,ఈ భవనాల వలన మహిళా సంఘాలకు వివిధ శిక్షణ లు ఇవ్వడం, వారికీ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతాయని అన్నారు.తర్వాత జిల్లా సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం లో జిల్లాలోని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఉత్తమ యూనిట్ నిర్వహకులతో ముఖాముఖీ కార్యక్రమం లో ఆయా యూనిట్ల పనీతిరు, వారి అనుభవాలు, వారికీ ఇంకా కావాలసిన శిక్షణ లు, సదుపాయాలు తదితర అంశాలను అడిగితెలుసుకొన్నారు. సెర్ప్ ద్వారా ఆయా జిల్లాలో సభ్యుల నుండి అనుభవాలు, సలహాలు, సూచనలు సేకరించడం జరుగుతుందని, జిల్లా కార్యాలయ సిబ్బంది తో మాట్లాడుతు ఆయా వింగ్ లకు కావాల్సిన శిక్షణ లు, సదుపాయాల పై అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా డిపియం లు రమేష్, నారాయణ, నాగేశ్వర్ రావ్, జిల్లా ఏపీఎం లు గంగాధర్, చక్రవర్తి,త్రివేణి,హుస్సేన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఆమనీ, కోశాధికారి హరిత, సీ. సీ. సత్యనారాయణ, ఆయా యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

## మద్యం అలవాటు కారణమా..? విచారణ కొనసాగుతోంది

వట్పల్లి, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల పరిధిలోని భూత్కూర్ గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... గొల్ల ఏ దొడ్లే లక్ష్మణ్ (28), తండ్రి కీ.శే. మల్లేశం, స్వగ్రామం గంగోజీపేట (చౌటకూర్ మండలం), కొన్ని సంవత్సరాల క్రితం భూత్కూర్ గ్రామానికి ఇల్లరికం అల్లుడిగా వచ్చి దొడ్లే నీరజ (24)ను వివాహం చేసుకుని అక్కడే నివాసముంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న లక్ష్మణ్‌కు మద్యం సేవించే అలవాటు ఉండి, తరచూ కుటుంబ సభ్యులతో గొడవలు జరుగుతుండేవి. తేదీ 13-04-2026న మద్యం మత్తులో భార్యపై దాడి చేయగా, ఆమెకు చికిత్స చేయించి తిరిగి ఇంటికి తీసుకువచ్చినట్లు సమాచారం. అయితే 14-04-2026 సాయంత్రం మళ్లీ మద్యం తాగి భార్యతో వాగ్వాదానికి దిగిన లక్ష్మణ్, తన ఆటో (నంబర్: ౧+15౫4205)తో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అదే రాత్రి సుమారు 9 గంటల సమయంలో తన ఫోన్ ద్వారా భార్యకు వీడియో పంపిస్తూ "నేను ఆత్మహత్య చేసుకుంటాను" అని తెలిపాడు. దీనితో అప్రమత్తమైన నీరజ తన బంధువులకు సమాచారం ఇవ్వగా, వారు వెంటనే గ్రామ శివారులో వెతికారు. అనంతరం సుమారు 9:30 గంటల సమయంలో గ్రామానికి చెందిన వ్యవసాయ భూమిలోని వేప చెట్టుకు వైరు తాడుతో ఉరి వేసుకుని లక్ష్మణ్ మృతదేహం కనబడింది. ఈ ఘటనపై మృతుని చిన్న మామ దొడ్లే గోపాల్ (తండ్రి సంగయ్య) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి, నివేదిక కోసం ఎదురుచూస్తున్నట్లు వట్పల్లి ఎస్.ఐ. లవకుమార్ తెలిపారు

# నకిలీ పత్రాలతో కోటి విలువైన ప్లాట్ రిజిస్ట్రేషన్ యత్నం భగ్నం

చేవెళ్ల, ఏప్రిల్ 13 (ప్రజాదర్బార్): నకిలీ పత్రాలతో కోటి రూపాయల విలువైన ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించేందుకు ప్రయత్నించిన ముఠా చేవెళ్లలో బట్టబయలైంది. అప్రమత్తంగా వ్యవహరించిన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది మోసాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితులు అదుపులోకి వచ్చారు. వివరాల ఇలా వున్నాయి... హైదరాబాద్ కు చెందిన దొడ్డి శ్రీనివాస్ (సీనియర్ అసిస్టెంట్, ఎస్ఆర్ఓ) ఫిర్యాదు మేరకు సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ట్రాన్సాక్షన్ నం. +ఖజూ26002497 ద్వారా కొందరు వ్యక్తులు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, చేవెళ్లలో ఒక ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం పత్రాలు సమర్పించారు. పత్రాల ప్రకారం అమ్మకందారుగా అమృత పురకాయస్థ, కొనుగోలుదారుగా సురేఖ బాయి పేర్లు నమోదు చేయబడ్డాయి. పత్రాల పరిశీలనలో భాగంగా అమ్మకందారిని పిలిచినప్పుడు,అక్కడ ఉన్న ఓ మహిళ ముందుకు రావడంతో అధికారులకు అనుమానం కలిగింది. ఆమెను ప్రశ్నించగా సరైన సమాధానాలు ఇవ్వలేక తడబడింది. మరింతగా విచారించగా తన అసలు పేరు మున్నాబాయి అని ఒప్పుకుంది. ఆమెతో పాటు కుమార్తె సరస్వతి, అల్లుడు రాజేందర్, తయ్యబ్ ఉదిన్ ఉన్నట్లు తెలిసింది. ఇదే సమయంలో పరిస్థితి విషమిస్తుందని గ్రహించిన నిందితులు కార్యాలయం నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తయ్యబ్ ఉదిన్ భవనం రెండో అంతస్తు నుంచి దూకడంతో గాయపడ్డాడు. సిబ్బంది అప్రమత్తంగా స్పందించి అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు మున్నాబాయి,సరస్వతి, రాజేందర్, సురేఖతో పాటు తయ్యబ్ ఉదిన్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నిందితులు నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు యత్నించినట్లు ప్రాథమికంగా తేలింది. 2006లో ఏర్పాటు చేసిన వెంచర్‌లోని ప్లాట్‌పై ఈ మోసానికి యత్నించినట్లు అధికారులు గుర్తించారు. అసలు యజమాని వివరాలను దుర్వినియోగం చేసి ఈ మోసం చేసేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. సీనియర్ అసిస్టెంట్ దొడ్డి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. నిందితులు గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డారా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

## దేవరకద్ర ఎస్ ఐ నాగన్న




దేవరకద్ర ఏప్రిల్ 15 ప్రజా దర్బార్ ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని దేవరకద్ర ఎస్ ఐ బి. నాగన్న పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మీపల్లి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో బుధవారం పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ బి.నాగన్న ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున మానవహారం ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనం పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తామని, రోడ్ల పై అధిక వేగం తో, మద్యం సేవించి వాహనం నడపమని అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ నాగన్న మాట్లాడు తూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం, బైక్ స్టంట్లు చేయడం, మద్యం సేవించడం, మాదక ద్రవ్యాలకు బానిసకావొద్దన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దన్నారు. క్రమశిక్షణ తో చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఉపాధ్యాయులు,యువకులు, ఎస్ ఐ నాగన్న ను పెద్ద ఎత్తున సత్కరించారు.గ్రామ సర్పంచ్ పెద్ద మోని లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆత్మకూరి కవిత నాగేశ్వర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, పెద్ద మోని ఆంజనేయులు, బోయ రాములు, నాగరాజు, మన్యం, బాలయ్య, రాజు గౌడ్, మన్యం కొండ, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. రాజశేఖర్, పోలీస్ కానిస్టేబుళ్ళు పి. శ్రీనివాసులు, యం. నాను నాయక్, వి. లక్ష్మణ్, ఉపాధ్యాయులు దోమ శంకర్, చంద్ర శేఖర్, మదన్, విజయ లక్ష్మీ, సుజాత, వెంకట్రాములు, అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా గ్రూప్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌకుంట్లలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



దేవరకద్ర ఏప్రిల్ 15 ప్రజా దర్బార్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. రైతులకు మద్దతుగా ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సరైన ధర కొనుగోలు చేసి వారికి లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తులు ఇబ్బందులు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, మాజీ సర్పంచ్ స్వప్నమ్మ,వివిధ గ్రామ నాయకులు, అధికారులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయ నూతన అధ్యక్షుడిగా ఎం. రంజిత్ రెడ్డి



(ఉప్పల్, /ప్రజా దర్బార్) హబ్సిగూడ ఎస్.ఎస్.నగర్‌లోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి నిర్మాణ నిర్వహణ సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా రెండేళ్ల కాలానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా ఏ. యాదవ రెడ్డి, అధ్యక్షుడిగా ఎం. రంజిత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.వి. రాజి రెడ్డి, ఆర్. సిరీష్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా జి. సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా బి.కె. స్వామి ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా జి. రవీందర్ రెడ్డి, టి. రాఘవేందర్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రటరీలుగా జి. భాను సత్య శివరామ్ ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా జె. వెంకటేశ్వర్ల రెడ్డి, కె. అశోక్ రెడ్డి, కె. దామోదర్ రెడ్డి, ఎం. అరవింద్ రెడ్డి, సంజయ్ సేథియా, టి. ధర్మ రెడ్డి, బి. శ్రీనివాస్, జి. సత్యనారాయణ రెడ్డి, సిహెచ్. మహేందర్ రెడ్డి, టి. ఇందర్ సింగ్, సి. నిరంజన్ రెడ్డి, బి. రామి రెడ్డి ఎన్నికయ్యారు. సలహాదారులుగా కె. మల్ల రెడ్డి, బి. సుధాకర్ రెడ్డి, ఎం. సుధాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ నూతన అధ్యక్షుడు ఎం. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులందరూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# 20 న కాటారం మేడిగడ్డ కు సీఎం రాక.

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి ఏప్రిల్15.రాష్ట్ర ముఖ్యమంత్రి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు. సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో హై మాక్స్ లైట్లతో కాంతి వెలుగులు

చౌదరిగూడ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్):- గ్రామాలలో హై మాక్స్ లైట్లతో కాంతి ప్రజ్వల. ప్రజా ప్రభుత్వం ప్రజల నమ్మకం కోల్పోవద్దని గ్రామ అభివృద్ధి పథంలో భాగంగా జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలో పలు గ్రామాలు చలివేంద్రం పల్లి. గుంజల్ పహాడ్. రావిర్యాల మరియు వీరసముద్రం రావిర్యాల గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో నిన్న రాత్రి 9:00 గంటల సమయంలో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాక్స్ లైట్ల ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా కృషి చేస్తుందని గ్రామ అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం గడిచిన పదేళ్లలో గ్రామలలో ప్రజలు సంక్షేమ పథకాలు సరిగ్గా లేక ప్రజలు ఎంతో ఇబ్బడిపడ్డారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు మహిళలకు ప్రత్యేక సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ నర్సింహారెడ్డి సర్పంచ్ శశిధర్ మాజీ సర్పంచ్ నర్సిములు, యాదగిరి గౌడ్ సర్పంచ్ నీలయ్య, రామకృష్ణ, భాస్కర్, నర్సిములు, ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, సుదాకర్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

